కంటి వైద్య శిబిరం ప్రారంభం

కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మెచ్చా

దమ్మపేట, అక్టోబర్ 1: దమ్మపేటలో ఆదివారం కంటి వైద్య శిబిరాన్ని వైరా లయన్స్ క్లబ్ ఏర్పాటు చేసింది. దీనిని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ప్రారంభించారు. క్లబ్ బాధ్యులు కాపా మురళీకృష్ణ, శివ ప్రసాద్, దారా కృష్ణారావు, శ్యామ్‌బాబు, సాతులూరి సత్యనారాయణ, లగడపాటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో భక్తుల పూజలు

పూజలు చేస్తున్న భక్తులు

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 1: మండలంలోని నారంవారిగూడెం కాలనీలోని విజయభవాని, వినాయకపురంలోని చిలకలగండి ముత్యాలమ్మ, నారాయణపురంలోని కట్ట మైసమ్మ, గోగులపూడిలోని గుబ్బల మంగమ్మ ఆలయాల్లో భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. మొక్కులు తీర్చుకున్నారు. సహపంక్తి భోజనాలు చేశారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ

అశ్వారావుపేట, అక్టోబర్ 1: పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో సీసీ రోడ్లకు ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఎంపీటీసీ సభ్యురాలు సత్యవరపు తిరుమల తదితరులు పాల్గొన్నారు.

విష జ్వరాలతో జాగ్రత్త

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 1: విష జ్వరాలు ప్రబలుతున్నాయని, ప్రజ లు అప్రమత్తంగా ఉండాలని కొమరారం పీహెచ్‌సీ డాక్టర్ లో

వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ లోహిత

హిత అన్నారు. మండలంలోని నిజాంపేట, వేపల్లగడ్డ, కొమరారం గ్రామాల్లో బుధవారం వైద్య శిబిరాలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. జ్వరం వచ్చిన వెంటనే ఆస్పత్రికి వెళ్లాలన్నారు. ఆహార పదార్థాలు వేడి వేడిగా తీసు కో వాలన్నారు. ఇళ్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు

ఆర్య వైశ్యుల ప్రదర్శన

చండ్రుగొండ, అక్టోబర్ 1: ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్య వైశ్యులు ఆదివారం చండ్రుగొండలో ప్రదర్శన నిర్వహించారు. వైశ్య కమిషన్, కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, వ్యాపార–విద్యాభివృద్ధికి రుణాలు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నాయకులు చీదెళ్ల పవన్‌కుమార్, కుక్కడపు హరిబాబు, దారా రమేష్, చిట్టూరి సత్యం, కుక్కడపు వెంకటేశ్వరరావు, మిట్టపల్లి మోహన్‌రావు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే మెచ్చా పర్యటన

అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 1: మండలంలో సోమవారం ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పర్యటిస్తారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్‌రావు తెలిపారు. ఆయన ఆదివారం పార్టీ సమావేశంలో మాట్లాడుతూ.. పర్యటనను జయప్రదం చేయాలని కోరారు.

అశ్వారావుపేట టౌన్: బస్టాండ్ ఆవరణలో శ్రమదానం

చండ్రుగొండ: తిప్పనపల్లి గ్రామంలో శ్రమదానం

'స్వచ్ఛత' శ్రమదానానికి ఇలా కదిలొచ్చారు..!

ఇల్లెందు రూరల్: మాట్లాడుతున్న జడ్పీ సీఈవో విద్యాలత

అశ్వారావుపేట టౌన్: మానవహారం నిర్వహించిన వ్యవసాయ కళాశాల విద్యార్థులు

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 1: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని జడ్పీ సీఈవో విద్యాలత అన్నారు. మండలంలోని సుభాష్‌నగర్ ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కాలేజీలో, కొన్ని పీహెచ్‌సీలలో ఆదివారం 'స్వచ్ఛతా హీ సేవా' శ్రమదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ.. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే వ్యాధులు దరి చేరవని అన్నారు. చెత్తాచెదారం, మురుగు నీరు నిల్వ ఉన్నచోట దోమలు పుట్టుకొస్తాయని, వాటి కారణంగా విష జ్వరాలు వస్తాయని చెప్పారు. పరిశుభ్రత పాటిస్తే.. మురుగు/నిల్వ నీటిని తొలగిస్తే వ్యాధుల నుంచి దూరంగా ఉన్నట్లేనని, ఆరోగ్యాన్ని కాపాడుకున్నట్లేనని అన్నారు. శ్రమదానంలో పాల్గొన్న వారితో 'స్వచ్ఛతా' ప్రతిజ్ఞ చేయించారు. ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అరుణకుమారి, ఎంపీడీవో బాలరాజు, ఎంపీవో చిరంజీవి, పీడీ మాధవి, సర్పంచ్ వల్లాల మంగమ్మ, పంచాయతీ కార్యదర్శి రజనీకాంత్, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

అశ్వారావుపేటలో..

అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 8: స్థానిక వ్యవసాయ కళాశాల విద్యార్థులు తమ కళాశాల ఆవరణలో చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు తొలగించారు. రింగ్ రోడ్డు వరకు 'స్వచ్ఛతా హీ సేవా' ర్యాలీ, అక్కడ మానవ హారం నిర్వహించారు. అశ్వారావుపేట, గుర్రాలచెరువు, పేరాయగూడెం పంచాయతీల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, ప్రజలు శ్రమదానంతో చెత్తాచెదారం తొలగించారు. బస్టాండ్ ఆవరణలో శ్రమదానాన్ని ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో వ్యవసాయ కళాశాల అధ్యాపకులు, ఎంపీటీసీ సభ్యురాలు వేముల భారతి, ఎంపీడీవో గొట్టిపర్తి శ్రీనివాసరావు, అశ్వారావుపేట పంచాయతీ కార్యనిర్వహణాధికారి గజవెల్లి హరికృష్ణ, కార్యదర్శి తేజ తదితరులు పాల్గొన్నారు.

> **ప్రజాప్రతినిధులు, నాయకులు..**
> **అధికారులు, ఉద్యోగులు..**
> **విద్యార్థులు, అధ్యాపకులు..**
>
> **కొందరి చేతుల్లో చీపుర్లు..**
> **ఇంకొందరి చేతుల్లో కొడవళ్లు..**
> **మరికొందరి చేతుల్లో పారలు..**
>
> **అందరూ కలిసొచ్చారు..**
> **ఒక్కటిగా కదిలొచ్చారు..**
> **'స్వచ్ఛత' శ్రమదానం చేశారు..!**

అన్నపురెడ్డిపల్లి మండలంలో..

అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 1: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మండలవ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, పౌరులు కలిసి శ్రమదానం చేశారు. పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం తొలగించారు. ఎంపీపీ సున్నం లలిత, జడ్పీటీసీ సభ్యురాలు భారత లాలమ్మ, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చండ్రుగొండ మండలంలో..

చండ్రుగొండ, అక్టోబర్ 1: మండలంలోని తిప్పనపల్లి పంచాయతీ, చండ్రుగొండ కేజీబీవీ వసతి గృహంలో జరిగిన శ్రమదానంలో జడ్పీ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ రసూల్, ఎంపీడీవో రేవతి, ఎంపీటీసీ సభ్యురాలు లంకా విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు శివ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

దమ్మపేటలో..

దమ్మపేట, అక్టోబర్ 1: దమ్మపేటలో ప్రజాప్రతినిధులు, అధికారులు ర్యాలీ నిర్వహించి, శ్రమదానంతో చెత్తాచెదారం తొలగించారు. జడ్పీటీసీ సభ్యుడు పైడి వెంకటేశ్వరరావు, సర్పంచ్ ఉయ్యాల చిన్నవెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ దారా యుగంధర్, వార్డు సభ్యుడు పగడాల రాంబాబు, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లి మండలంలో..

టేకులపల్లి, అక్టోబర్ 1: మండలవ్యాప్తంగా సర్పంచుల ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం జరిగింది. ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

టేకులపల్లి: రోడ్డు ఊడుస్తున్న సర్పంచ్, గ్రామస్తులు

అన్నపురెడ్డిపల్లి: పిచ్చి మొక్కలను తొలగిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

చండ్రుగొండ: కేజీబీవీలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో రేవతి తదితరులు

దమ్మపేటలో ర్యాలీ